అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -154 మంగళవారం 2 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**



హైదరాబాద్ **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. మిగతాది 2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. మిగతాది 2లో...

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు**

**బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ**



# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

**భారత్ అమెరికా సంబంధాలు మరింత బలోపేతం**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** షాంఘై సహకార సదస్సు వేళ భౌగోళిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు భారత్‌పై నోటికి వచ్చిన విమర్శలు చేసిన ట్రంప్ కార్యవర్గం మెల్లగా స్వరం మార్చింది. మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీకి కొన్ని నిమిషాల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా భారత్-అమెరికా సంబంధాలను కొనియాడారు. వీటిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు- ప్రకటించారుమిగతాది 2లో...

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే



**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

**మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు: రాహుల్ గాంధీ**

**'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,:**సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,మిగతాది 2లో...

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**



2లో.

# నాలుగేళ్ళ స్థానికత తప్పనిసరి



**స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

న్యూఢిల్లీ:**సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మిగతాది 2లో...

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..?

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ**

**కెసిఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు**

**కవిత వ్యాఖ్యలపైనా చర్చ జరిగినట్లు సమాచాం**

**సోషల్ మీడియా నుంచి కవిత పిఆర్‌వో తొలగింపు**



2లో.

# సిబిఐ కు భయపడేది లేదు

**రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు**

**ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

**గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర**

**మీడియా తో రేవంత్‌పై మండిపాటు**



హైదరాబాద్: **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ



విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట. మిగతాది 2లో...

# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు సహా సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హోదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

### గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు -బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ


హైదరాబాద్, **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని



చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

హైదరాబాద్, **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు



సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

**(మొదటి పేజీ తరువాయి)**

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

**(మొదటి పేజీ తరువాయి)**

రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

**.(మొదటి పేజీ తరువాయి)**

భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అందుకొంటున్నాయి. 21వ శతాబ్ధంలోనే ఓ అర్ధవంత మైన సమగ్ర బంధం. ఈ నెలలో మా మిత్రత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై దృష్టిపెడుతున్నాం. వీటిల్లో సృజనాత్మకత, వ్యాపారం నుంచి రక్షణ, ద్వైపాక్షిక అంశాలు ఉండనున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహమే మా సహకారానికి పునాదులుగా నిలిచి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అంతేకాదు మా ఆర్థికబంధంలోని అద్భుతమైన అవకాశాలను మేము గుర్తించామని మార్కో రూబియో పేర్కొన్నారు. యురేషియాలోని కీలక శక్తులైన భారత్, చైనా, రష్యా ఒకే వేదికపై నిలిచిన వేళ మార్కో రూబియో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ వ్యాఖ్యలకు కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోటికి వచ్చినట్లు- భారత్‌పై మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యూఢిల్లీనే చేస్తోందన్నారు. మరోవైపు ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలు చాలావరకు చట్ట విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ తన ఆర్థిక అధికారాలను అతిక్రమించి అధికంగా టారిఫ్‌లను పెంచినట్లు- పేర్కొంది. 7-4 తేడాతో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తులు ఈ తీర్పు వెలువరించారు. ఈ క్రమంలో రూబియో ప్రకటన నష్ట నివారణ చర్యల్లో భాగంగా చేశారా అన్న కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..?

హైదరాబాద్: **సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):**

ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే.. కవిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసింది. దానితో పాటు బీఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పీఆర్వోను బీఆర్ఎస్ తొలగించింది.అయితే కవిత కామెంట్స్‌పై బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కవిత కామెంట్స్ తర్వాత ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో కేటీఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో సమావేశం సమావేశమైనట్లు సమాచారం. కవిత కామెంట్స్‌పై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చిస్తోన్నట్లు తెలుస్తోంది. నేడో.. రేపో.. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి

# సిబిఐ కు భయపడేది లేదు

**.(మొదటి పేజీ తరువాయి)**

గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ- సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు-న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీ-ఆర్ విరుచుకుపడ్డారు.

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

### అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,:**సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం.

### -సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి.



**బయ్యారం/జర్నలిస్ట్ వార్త):సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిసి బిల్లు ఆమోదం పట్ల బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డిహర్షం వ్యక్తం చేశారు.బీసీ బిల్లు ఆమోదానికి కృషిచేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల గురించి పట్టించుకోకపోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో శాసనసభలో ఆమోదించింది.గతంలో పాలించిన వారు బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,బీసీ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ మరిచిపోలేరన్నారు.
బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## మహా ధర్నాకు హైదరాబాద్ బయలుదేరిన పీఆర్టీయూ నాయకులు.




**బయ్యారం/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** సీపీఎస్ అంతం పీఆర్టీయు పంతం అనే నినాదంతో పీఆర్టీయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం సోమవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి బయ్యారం మండలానికి చెందిన పీఆర్టీయు మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత ఫించను విధానాన్ని అమలు చేయాలి అని అన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు,పీఆర్సీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ రావు, అజ్మీర కోటేశ్వరరావు,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి కళోత్సవ్ ప్రథమ స్థానం సాధించిన కట్రాల విద్యార్థులు.



**వర్ధన్నపేట/సెప్టెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** జే ఎస్ ఏం పాఠశాల వరంగల్ లో సోమవారం నిర్వహించి జిల్లాస్థాయి కళోత్సవ్ -2025 పోటీలు -జడ్.పి.హెచ్.ఎస్ కట్రాల విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని, అతున్నత నైపుణ్యాన్ని ప్రదర్శించి, జిల్లాస్థాయిలో 'మైమ్' విభాగంలో ఎస్కే సన, త్రీడీ విజువల్ ఆర్ట్స్ విభాగంలో ఎస్కే సమీరా, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ డోర్ లో ఎండి ఫ్రెండ్ ద్వితీయ స్థానం పొందారు. వీరికి గైడ్ టీచర్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ మాధవి వ్యవహరించారు . జిల్లా విదాశాఖాధికారి చేతుల మీదుగా గెలచిన విజేతలు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందుకున్నారు .గెలిచిన విదార్థులు' రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గోంటారు . ఈ సందర్భముగా విజేతలుగా బహుమతులు పొందిన విద్దార్థయులను,ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామునూరు శ్రీధర్, ఉపాధాయినీ-ఉపాధ్యాయులు అభినందించారు .

## ఘనంగా గణేష్ నిమజ్జనం

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**తల్లాడ/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో (ఎతిరాశిపురం) గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి
ప్రత్యేక పూజలు చేసి మండల ప్రజలు, గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో,ఆ గణనాధుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని, ఎత్తున పూజలు నిర్వహించారు, అనంతరం తాళమేళాలతో, డీజే డాన్సులతో యువతీ యువకులు గణేశుని నిమజ్జనం చేశారు,
ఈ కార్యక్రమంలో భక్తులు దుండేటి అప్పిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అఖిలాష్, నరేష్, సాంబ, నాగేశ్వరరావు యువతి యువకులు, గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్





**ఐనవోలు/సెప్టెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** బీసీలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం సోమవారం ఐనవోలు మండల కేంద్రంలో నంది సెంటర్ వద్ద ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు రాహుల్ గాంధీ 42శాతం ప్రకటించిన రిజర్వేషన్ ప్రకారం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టిందన్నారు. అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థ గత ఎన్నికలలో 50శాతం రిజర్వేషన్ పరిమితి ఎత్తివేస్తూ బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి ఆమోదిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి, ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. బీసీలకు 42శాతం అనేది కాంగ్రెస్ తీసుకున్న చరిత్ర ఆత్మక నిర్ణయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలకు జనాభా దామాషా ప్రకారం.. సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రిజర్వేషన్ కల్పించాలని ఉన్నతమైన ఆలోచన్నారు. బీసీ బిల్లు 42 శాతానికి ఆమోదం తెలిపిన సందర్భంగా రాహుల్ గాంధీ కి, మల్లికార్జున కార్గే కి, మీనాక్షి నటరాజన్ కి,సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి అంతటికి, స్థానిక ఎమ్మెల్యే సీకేఆర్ నాగరాజు కి బీసీల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ ప్రజలు సోషల్ మీడియా మిత్రులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**రాయపర్తి/సెప్టెంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సూర్య తండ గ్రామ పంచాయితీ పరిదిలో వెలసిన గణనాధులను సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులకు 30 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుస్తాడని అన్నారు. గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

## హైద్రాబాద్ లో జరగనున్న తెలంగాణ ఫోటో ఎక్స్పో




**సత్తుపల్లి/సెప్టెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన తెలంగాణ నడిబొడ్డు అయినటువంటి హైదరాబాదు నగరంలో ఈ సెప్టెంబర్ 19, 20, 21, తేదీల్లో ఫోటో ఎక్స్పో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేసినటువంటి సత్తుపల్లి సీనియర్ ఫోటోగ్రాఫర్స్ హరి స్టూడియో నరేంద్రనాథ్ మాట్లాడుతూ ఇలాంటి ఎక్స్పోలకి వెళ్తేనే కొత్త కొత్త విషయాలు తెలుస్తాయి కొత్త టెక్నాలజీ గురించి మనకు అవగాహన కలుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి యూనియన్ అధ్యక్షులు పోలీస్ స్టూడియో భాష, సీనియర్ ఫోటోగ్రాఫర్ కల్కి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పిన్నం కనకారావు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, రాంబాబు, రామ్మూర్తి ఫోటోగ్రాఫర్లు పోస్టర్ ఆవిష్కరణలో పాలుపంచుకున్నారు

## వి ఎం బంజర్ సెంటర్ లో రాహుల్ గాంధీ

# దిష్టి బొమ్మ దహనం.. అడ్డుకున్న పోలీసులు





**పెనుబల్లి/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పెనుబల్లి మండల కేంద్రంలో వి.యం బంజర రింగ్ సెంటర్ నందు బీజేపీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన్,మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు,ఉపాధ్యక్షులు కొనకాల వెంకట స్వామి, నాగుబండి వెంకటేశ్వరరావు, కార్యదర్శులు కోటా సుధాకర్, వి.సత్యనారాయణ రెడ్డి, బిసి మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్ , సోషల్ మీడియా కన్వినర్ కాటిని శివకృష్ణ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన అక్కెనపల్లి బాలరాజు

### ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్1 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల అక్కినపల్లి మల్లయ్య మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు సోమవారం మల్లయ్య ఇంటిని సందర్శించి, మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.అదేవిధంగా గ్రామానికిచెందిన మారపాక వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా,



విషయం తెలుసు కున్నబిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకుడు,మాజీ మార్కెట్ చైర్మన్ అక్కేనపల్లి బాలరాజు గ్రామంలోని వెంకటమ్మ ఇంటిని సందర్శించి, వెంకటమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.మృతురాలి కుటుంబా న్ని పరామర్శించి, కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అక్కెన పల్లి భిక్షపతి, మరపాక మనోహర్, మండల యూత్ నాయకుడు గుగులోత్ సమ్మన్న, మేకల మల్లేష్, పిడు గు రవి యాదవ్,దాసరి యాదగిరి యాదవ్, లారా



యాదవ్,మరపాక ప్రభాకర్,మరపాక నాగరాజు, గుగు లోత్ నరసింహ,మరపాక అశోక్, మర పాక బాబు, భూక్యా సాంబరాజు,ముక్కముల రాజు, ఆంజనేయు లు,మరపాక చంద్రమౌళి, మరపాక రామచంద్రు, ప్రభు దాస్, మరపాక శ్రీధర్ అందుబాటులోఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణు లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి. - ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్, టై,టీ షర్ట్స్ పంపిణీ**






**రాయపర్తి/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త)** :నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలోని కొత్త తండా ఎంపీపీ ఎస్, జయరాం తండా (ఎస్)గ్రామంలోని ఎంపీపీఎస్, కొండూరు,కోలన్ పల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.సర్కారు బడులు సత్తా కలిగిన బడులని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు.సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగాలంటే చదువు ఒక్కటే మార్గం అని అన్నారు.ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి పాఠశాలల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతుల కృష్ణ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతాకుల రంగా రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,మాజీ సర్పంచ్ లు కర్ర రవీందర్ రెడ్డి,గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, పోగులకొండ వేణు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలు వేరు సాయి గౌడ్, జాటోత్ అనిల్, ఐత రవి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, గారే నరేష్, ఐత జంపి, పిరని రాజు, ఎండీ యకూబ్, ప్రవీణ్, రమాకాంత్, గుండె రాకేష్,డికొండ సంతోష్, కందుకూరి నాగరాజు, కందుకూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్సు లారీ ఢీ కొట్టుకొని ప్రయాణికులకు స్వల్ప గాయాలు





**వైరా/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** వైరా పినపాక బ్రిడ్జిపై లారీ బస్సు డీ. బస్సుల్లో ఉన్న 15 మందికి స్వల్ప గాయాలు ఐయి దింతో వైరాలో ప్రధాన రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచాయి. స్టేజి పినపాక బ్రిడ్జి వద్ద లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలుమణుగూరు నుంచి ఖమ్మం వెళ్తుండగా బస్సును ఢీ కొట్టిన లారీ,గాయపడ్డ ప్రయాణికులను అంబులెన్స్ లో పోలీసులు ఆస్పత్రికి తరలించారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి

**-మచ్చ కుమారస్వామి.**



**రాయపర్తి/సెప్టెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎలక్షన్ లో 50% రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ,బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి బీసీలు రాజకీయంగా ఎదగాలని ఉద్దేశంతో బీసీ రిజర్వేషన్ అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల యాదగిరి, ఎండి అఫ్రోజ్, ఎండి ఉస్మాన్, కుంట రమేష్,చెవ్వు కాశీ నాదం, మచ్చ నిలయ, పాల్వంచ కోటేశ్వర్, మచ్చ రమేష్, గుగులోత్ శ్రీనివాస్,ఎస్.కె రఫీక్, ఎండి గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం- పేదవాడి జీవితం ఇంకా చీకటిలోనే!

**పాలకులు విఫలమయ్యారు - సమరశీల ఉద్యమాలే మార్గం సీపీఐ**





**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా పేదవాడి విద్య, వైద్యం, ఇల్లు, స్థలం ఇంకా దూర స్వప్నంగానే మిగిలిపోయాయని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో జరిగిన సభలో 50 కుటుంబాలు సీపీఐలో చేరాయి.కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమై, 70 శాతం మంది అరకొరా జీవితం గడపాల్సి వస్తోంది. చదువుకున్న యువతకు ఉపాధి లేక విదేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరంగల్ మహానగరం విస్తరిస్తున్నా పరిశ్రమలు లేవు. నిరుద్యోగులు పెరుగుతున్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించే దిశగా భూ పోరాటాలను ముమ్మరం చేస్తాం” అని బిక్షపతి ఘాటుగా వ్యాఖ్యానించారు.జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎదునూరి వెంకటరాజం మాట్లాడుతూ %-% “ఆదానీ, అంబానీ ఆస్తులు లక్షల కోట్లకు చేరినా కోట్లాది మంది ప్రజలు దారిద్ర్యరేఖ కిందనే ఉన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలే మార్గం” అని హితవు పలికారు.సీపీఐలో చేరిన వారిలో భాగ్యమ్మ, ఆలకుంట్ల రాజయ్య, పల్లెపు కనకయ్య, రజిత, కుమార్, వల్లపు విజయ, కళ్యాణ్, లక్ష్మి, రంజిత్ కుమార్, మౌనిక, కళావతి, సాంబలక్ష్మి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో చిలుక బాబు, వల్లపు వెంకటయ్య, అల్వాల రాజు, పద్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు ఖచ్చితంగా పాటించాలి



**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని గణేష్ మండప విగ్రహ నిర్వాహకులకు సోమవారం నిమజ్జన అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం రోజున పాటించవలసిన నిబంధనలు, శాంతియుత ఊరేగింపును నిర్వహించే మార్గదర్శకాలు వివరించబడ్డాయి.సదస్సులో ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. ప్రవీణ్ కుమార్, ఎస్సై షేక్ జానీ పాషా, నరసింహారావు పాల్గొన్నారు. పోలీసులు నిర్వాహకులకు, ప్రజలకు నిమజ్జనం సందర్భంలో శాంతి, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ విధానాలను వివరించారు.

**పోలీసుల సూచనలు :**

నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలి.ఏసీపీ కేటాయించిన ప్రత్యేక నంబర్ వాహనంపై తప్పనిసరిగా ప్రదర్శించాలి.ఒక్క విగ్రహం ఒక్క వాహనంలోనే తరలించాలి.

డీజే/మ్యూజిక్ సిస్టమ్ వాడకం నిషేధం.వాహనంలో మద్యం సేవించిన వారు ఉండరాదు.వాహనాలు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా నడపాలి.ప్రార్థనా స్థలాల దగ్గర లేదా మార్గంలో వాహనాలను నిలపరాదు .ఊరేగింపులో భానసంచ వాడకూడదు.పోలీసుల సూచనలు పాటిస్తూ కార్యక్రమాన్ని ప్రశాంతంగా కొనసాగించాలి. పోలీసుల సూచనలతో గణేష్ నిమజ్జనం రోజున ట్రాఫిక్, భద్రతా సమస్యలు లేకుండా, అందరి ఉత్సవాన్ని సురక్షితంగా జరిపించడమే. నిర్వాహకులు ప్రజలకు పోలీసులు సహకారం అందించాలని తెలిపారు.

# భక్తిశ్రద్ధల నడుమ కరెంటోళ్ల వినాయకుని నిమజ్జనం

**... అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన విద్యుత్ డిఈ రాంబాబు**

**టౌన్ ఏఈ శంకర్ ను అభినందించిన డిఈ, ఏడిఈ**



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్1 (జర్నలిస్ట్ వార్త) :** ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో గత ఐదురోజులక్రితం వినాయకచతుర్థి నాడు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు ప్రతిష్టించిన వినాయకుని విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో సోమవారం విద్యుత్ ఉద్యోగుల సమక్షంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ వై రాంబాబు పాల్గొన్నారు. ఉదయం గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ముగిశాక, మధ్యాహ్నం అన్నదాత డిఈ రాంబాబు ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి సాయంత్రం నిమజ్జనానికి బయల్దేరి కార్యక్రమాన్ని సజావుగా ముగించారు.ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది కోరిక మేరకు పట్టణకేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంఆవరణలో వినాయకప్రతిష్టాపన కార్యరమానికి అనుమతించామన్నారు. ఘనపూర్ కేంద్రంలో1969వ సంవత్సరంలో విద్యుత్ కార్యాలయం నిర్మించిన తర్వాత మొట్టమొదటి సారి భక్తి శ్రద్ధలతో సిబ్బందితో కలిసి వినాయకుని విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. నవరాత్రులు సమీపిస్తున్నం దున సిబ్బంది నిమజ్జనకార్యక్రమా ఏర్పాట్లలో విధులు నిర్వహించాల్సి ఉన్నందున కార్యరమాన్నిముంగిచాల్సి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన టౌన్ ఏఈ పగిడిముంతల శంకర్, వారి బృందాన్ని అధికారులు అభినందించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యుత్ భద్రతాప్రమాణాలను పాటిస్తూఎలాంటి ప్రమాదాలుజరగకుండా గణనాథుని దీవెనలతో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఘనపూర్ స్టేషన్ పాల్వాయి రణధీర్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ, ఎఎఓ రమేష్, ఏఈలు శంకర్, శివ కుమార్, లక్ష్మీ నారాయణ, విశ్వ సాహితీ, శ్వేతా, సబ్ ఇంజనీర్ సాధన, హరిత, 327 యూనియన్ నాయకులు బి రాజ్ కుమార్, టిఆర్వికెఎస్ ప్రతినిధి మహేందర్,హెచ్ 82ప్రతినిధి అల్లావుల రాము, జేఏఓ నరసింహ రెడ్డి, వీరస్వామి, అర్చన, ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, సీనియర్ లైన్ఇన్స్పెక్టర్ ఎల్ రామాచారి, లైన్ ఇన్స్పెక్టర్ లు ఓ యాదగిరి, పెద్దిరెడ్డి, కాలురామ్, లైన్మెన్ లు వాసం శ్రీధర్, సురేందర్ రెడ్డి, అల్లం సదన్, యుగెందర్, సుధాకర్, అన్వర్ పాష, కృష్ణంరాజు, లక్పతి,సందీప్, రమేష్,అసిస్టెంట్ లైన్మేన్లు నాగరాజు, అశోక్, వెంకటేష్, రాము,అన్మ్యాన్డ్ వర్కర్స్ అశోక్,రాజు,రాజేందర్,సురేష్,అజయ్,కుమార్ తదిత ర సిబ్బంది పాల్గొన్నారు.



## మడేలయ్య స్వామి గుడి అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందజేత



**రాయపర్తి/సెప్టెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవం మడేలయ్య స్వామి గుడి ఆలయ అభివృద్ధికి సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనను రజక కులస్తులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి,లేతకుల సుధాకర్ రెడ్డి, రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఫిర్యాదుతో వివాహిత మిస్సింగ్ కేసు నమోదు



**హనుమకొండ బ్యూరో /1 సెప్టెంబర్ (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్: నారాయణగిరి గ్రామానికి చెందిన వివాహిత వక్కల సుమలత (భర్త: రాజు, వయసు 40) ఉదయం తన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు స్వయంగా వెతికినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో, భర్త వక్కల రాజు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.సుమలత వ్యవసాయం వృత్తిగా చేసుకుంటూ జీవనం సాగిస్తోందన్నారు. ఈ ఘటనపై స్పందించిన ధర్మసాగర్ పిఎస్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళ ఆచూకీ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సంబంధిత నంబర్లు కూడా విడుదల చేశారు.
వివరాలు ఇలా ఉన్నాయి:ధర్మసాగర్ పి ఎస్ : 87126 85010
ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ధర్మసాగర్ పీఎస్ : 87126 85127సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ధర్మసాగర్ పీఎస్ : 87125 84494 ఆచూకీ తెలిసినవారు ఈ నంబర్లలో ఏదైనా ఒకదానికి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## 3న సీఎం రేవంత్ రెడ్డి రాక

**-మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తుంబూరు దయాకర్ రెడ్డి**





**చంద్రుగొండ/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## తల్లాడ మండల కేంద్రంలో

# డ్రైనేజీ పూడిక తీయట్లేదు



**తల్లాడ/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం లో డ్రైనేజీ ఉండి పూడిక తీయక నిర్లక్ష్యం కనిపిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకుడు రావూరి రవిప్రసాద్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ వర్షపు నీరు రోడ్లు ఇరువైపులా నీరు నిలవడంతో దోమలు, కప్పలు పాములు, చేరే అవకాశం ఉందనిగత 22 సంవత్సరాల నుంచి గ్రామస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ వెనకబడిపోయినది అంతకుముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో డ్రైనేజీలు కట్టించడం జరిగినది సంవత్సరాల నుంచి గ్రామములో డ్రైనేజీలు పట్టించుకునే వాళ్లు కరువైనారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ మధ్యలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినది అయినా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థని నిర్లక్ష్యం చేస్తున్నారు వర్షం వచ్చిన ఆ వాటర్ రోడ్డు మీదకి మురికి నీరు రోడ్డు మీదకి వస్తున్నాయి కావున ఇకనైనా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామస్థాయిలో డ్రైనేజీలు నిర్మించాలని తల్లాడ




మండలం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత శీలం రామ నర్సింహారెడ్డి . టిడిపి . రైతు సంఘం నాయకులు రావూరి రవిప్రసాద్.సత్తుపల్లి ఎమ్మెల్యే కి ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

## గణనాథుని కృప ఎల్లవేళలా

# ప్రజలందరిపై ఉండాలి

**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**









**వర్ధన్నపేట, సెప్టెంబర్ 01,జర్నలిస్ట్ వార్త :** గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫిరంగి గడ్డ వద్ద సహారా యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద వేద పండితులు కలకోట గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద వేద పండితులు దేవేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై మరియు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ పూజ కార్యక్రమంలో ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పూజారి రఘు, ఎల్లగౌడ్, జూలూరి రవి, రమేష్, పూజారి రమేష్, నరేష్, సురేష్, గాండ్ల కుమార్, గుండె రవి, నక్క రాజు,చిదిరాల ఎల్లగౌడ్,పూజారి శ్రీనివాస్, జూలూరి శ్యామ్, పొన్నం వేణు,పూజారి సోమయ్య, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్,నిమ్మాని సోమేశ్వర రావు, తుమ్మల విజయ్, రమేష్, రామకృష్ణ, సాయి, పల్లె శ్రీను, మల్లెపాక అనిల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలి

**-నర పోగు ప్రసాద్,**



**తల్లాడ/సెప్టెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శీను ఆదేశాల మేరకు తల్లాడ మండలం లో రాహుల్ గాంధీ పేరుతో పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది తల్లాడ మండలం ఉద్యమకారుల అధ్యక్షుడు రావుల గోపి గౌడ్, అధ్యక్షతన మండలం ఉద్యమకారులు ఉపాధ్యక్షుడు నారపోగు ప్రసాదు సోమవారం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల తెలంగాణ రాష్ట్ర ఆదేశాలను సారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం గుర్తించి ఉద్యమకాలు నెలవారిగా పెన్షన్ ఇన్సూరెన్స్ ఆరోగ్య కుటుంబ భద్రత కార్డు రకాల హామీలు, ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో రేగళ్ల శ్రీనివాసరావు రామారావు, తదితరు ఉద్యమకారులు లెటర్లు ద్వారా పోస్ట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి పంపించడం జరిగింది

# బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

**పోస్టర్ విడుదల చేసిన మంత్రులు**




**హైదరాబాద్,:సెప్టెంబర్ 01,(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్‌గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.